విద్యుత్ అంతరాయం లేకుండా..

- రంజాన్‌లో రౌండ్ ది క్లాక్ సేవల్లో సిబ్బంది
- సమస్యలు తలెత్తితే ఫిర్యాదు చేయాలి
- టీఎస్ఎస్‌పీడీసీఎల్ దక్షిణ మండలం చార్మినార్ డీఈ లింగయ్య గౌడ్



చార్మినార్: రంజాన్ మాసంలో విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీఎస్ఎస్‌పీడీసీఎల్ దక్షిణ మండలం చార్మినార్ డీఈ లింగయ్య గౌడ్ తెలిపారు. దక్షిణ మండలంలోని అన్ని డివిజన్లలో తమ సిబ్బంది రౌండ్ ది క్లాక్ సేవలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ అధికారులతో పాటు సిబ్బందికి ఫిర్యాదు చేయాలని ఇందుకోసం సెంట్రల్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో పాటు పాతబస్తీలోని ఆయా ప్రాంతాల ప్రజలు తమ పరిధిలోని అధికారులకు ఫిర్యాదు చేసేలా ఈ కింది నంబర్లను ఆయన 'సాక్షి'కి తెలిపారు.

చార్మినార్ ఏఈ పరిధిలో...

చార్మినార్ ఏడీఈ పరిధి చార్మినార్ ఏఈ పరిధిలోని నయాపూల్, మదీనా, పటేల్‌మార్కెట్, రికాబ్‌గంజ్, హైకోర్టు రోడ్డు, సిటీ కాలేజీ, చెలాపురా, ఘాన్సీబజార్, మూసాబౌలి, కుడా స్టేడియం, పేట్లబురుజు ప్రభుత్వ మెటర్నటీ ఆసుపత్రి, కోకాకీతట్టీ, హుస్సేనీఆలం తదితర ప్రాంతాలకు చెందిన వినియోగదారులు ఏవైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే సంబంధిత చార్మినార్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ నంబర్ (9490619803), చార్మినార్ ఏఈ (9440812935)లకు ఫోన్ చేయాలన్నారు.

మొఘల్‌పురా పరిధిలో...

మొఘల్‌పురా ఏఈ పరిధిలోని శాలిబండ, రాంబక్షిబండ, బేలా, హరిబౌలి, మొఘల్‌పురా, ఆస్రా ఆసుపత్రి, పంజేషా, బీబీబజార్, ఎతేబార్‌చౌక్, మీరాలంమండి, ఆలీజా కోట్లా, చార్మినార్, గుల్జార్‌హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా, జహేరానగర్, సిటీ సివిల్ కోర్టు, చెత్త బజార్, దివాన్‌దేవిడి, నయాపూల్‌కు చెందిన ప్రజలు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619799), మొఘల్‌పురా ఏఈ (9440812936) నంబర్‌కు.

హుస్సేనీఆలం పరిధిలో...

హుస్సేనీఆలం ఏఈ పరిధిలోని చార్మినార్, లాడ్‌బజార్, ముర్గీచౌక్, ఖిల్వత్, శాలిబండ, హిమ్మత్‌పురా, ఇక్బాల్‌దౌలా దేవిడి, ఫతేదర్వాజా, ఖాజీపురా, మూసాబౌలి, షాగంజ్, హుస్సేనీఆలం, సిప్లిగంజ్, ఖుర్షీద్ జా దేవిడి, గొల్లకిడికి, దూద్‌బౌలి, మురళీనగర్, బహదూర్‌పురా, పురానాపూల్‌కు చెందిన వారు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619800), హుస్సేనీఆలం ఏఈ (9440812937)నంబర్‌కు.

ఛత్రినాక పరిధిలో..

ఫలక్‌నుమా ఏడీఈ(9440812923) లోని ఛత్రినాక ఏఈ పరిధిలో కందికల్‌గేట్, ఛత్రినాక, ఉప్పుగూడ, అంబికానగర్, అరుంధతి కాలనీ, శివాజీనగర్, రక్షాపురం, లలితాబాగ్, తలాబ్‌కట్టా, సుల్తాన్‌షాహి, మెథర్‌వాడీ, గౌలిపురా, మక్దూంపురా, బాలాగంజ్, లాల్‌దర్వాజా, హరిబౌలికు చెందిన వారు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619812), ఏఈ (9440812940)లకు ఫోన్ చేయాలి.

ఫలక్‌నుమా పరిధిలో...

ఫలక్‌నుమా ఏఈ పరిధిలోని ఫలక్‌నుమా, ఫారూక్‌నగర్, నాగులబండ, రవీంద్రనాయక్ నగర్, జీఎం చావునీ, శివాజీనగర్, రాజన్న బావి, అలియాబాద్, లాల్‌దర్వాజా, ఛత్రీనాక, కందికల్‌గేట్, సయ్యద్ అలీ ఛబుత్రా, లాల్‌దర్వాజా మోడ్, ఘాజిమిల్లత్ కాలనీ, జంగమ్మెట్, ఉప్పుగూడ, సాదత్‌నగర్, సాయిబాబానగర్‌కు చెందిన ప్రజలు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619808), ఏఈ (944081938)లకు ఫోన్ చేయాలి.

చాంద్రాయణగుట్ట పరిధిలో...

చాంద్రాయణగుట్ట ఏఈ పరిధిలోని సీఆర్‌పీఎఫ్, సలాల, బార్కాస్, ముంతాజ్‌బాగ్, చాంద్రాయణగుట్ట, హఫీజ్‌బాబానగర్, ఉమర్ కాలనీ, రక్షాపురం, యూసుఫియన్ కాలనీ, గుల్షన్ ఎక్బాల్ కాలనీ, నసీబ్‌నగర్, తాళ్లకుంట, పూల్‌బాగ్, మైసారం, అహ్మద్ కాలనీ, ఇందిరానగర్, అల్ జాబ్రీ కాలనీ, ఆషమాబాద్‌కు చెందిన వారు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619810), ఏఈ (9440812939)లకు ఫోన్ చేయాలి.

చందులాల్ బారాదరి పరిధిలో...

మీరాలం ఏడీఈ (9440812924) లోని చందులాల్ బారాదరి ఏఈ పరిధిలోని చందులాల్ బారాదరి, ఇండస్ట్రీయల్ ఏరియా, బహదూర్‌పురా, తాడ్‌బన్, కాలాపత్తర్, అంజదుల్లాబాగ్, మోహీన్‌పురా, ఫతేదర్వాజా, గుల్షాన్‌నగర్, ఖాజీపురా, షక్కర్‌గంజ్, శాలిబండ, అలీనగర్, హమాల్‌వాడీ, రూప్‌లాల్ బజార్, షంషీర్‌గంజ్, సత్తార్‌బాగ్, అలీబాగ్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, ఘాజీబండ, రామ్నాస్‌పురా, ఐటీఐ కాలనీ, బిలాల్‌నగర్, దూద్‌బౌలి, కామాటిపురాకు చెందిన వారు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619802), ఏఈ (9440812941)లను సంప్రదించాలి.

అత్తాపూర్ ఏఈ పరిధిలో...

అత్తాపూర్ ఏఈ పరిధిలోని నందిముస్లాయిగూడ, కిషన్‌బాగ్, చిరాగ్‌అలీనగర్, కొండారెడ్డిగూడ, ఆసద్‌బాబానగర్, మహమూద్‌నగర్, ఎస్‌పీనగర్, నజంనగర్, అత్తాపూర్, హైదర్‌గూడ, ఏజీకాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, తేజస్వినీనగర్ కాలనీ, హుడా కాలనీ, రాంబాగ్, పాండురంగానగర్, బహదూర్‌పురా, షరీఫ్‌నగర్, సిక్ చావునీ, రాధాకృష్ణనగర్‌కు చెందిన వారు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619804), ఏఈ (9440812942)లకు ఫోన్ చేయాలి.

మీరాలం ఏఈ పరిధిలో..

మీరాలం ఏఈ పరిధిలోని తాడ్‌బన్, జూపార్కు, బహదూర్‌పురా, అన్సారీరోడ్డు, నవాబ్‌సాబ్‌కుంట, జహనుమా, ఫలక్‌నుమా, రైతుబజార్, ఇంజన్‌బౌలి, తీగలకుంట, వట్టెపల్లి, ఫాతీమానగర్, షంషీర్‌గంజ్, హసన్‌నగర్, రంజాన్ కాలనీ, షమా టాకీస్, బాయ్స్‌టౌన్, రషీద్ కాలనీ, అచ్చిరెడ్డినగర్, బీబీకా చష్మా, ముస్తాఫానగర్, ఈద్గా, ఖాజా ఫహాడీ, మోడ్రన్ టౌన్ కాలనీకు చెందిన ప్రజలు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెల్ (9490619806), ఏఈ (9440812943) నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఉపవాస దీక్షలు, నమాజ్ తప్పనిసరి

- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ
- మజ్లిస్ ఆధ్వర్యంలో మక్కా మసీదులో యౌముల్ ఖురాన్ సభ



సభలో మాట్లాడుతున్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

శాలిబండ: రంజాన్ నెలకు ప్రత్యేకత ఉందని, ముస్లింలు తప్పకుండా ఉపవాస దీక్షలు, జకాత్, తరాబీ నమాజ్, ఖురాన్ పఠనం తప్పకుండా చేయాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మక్కా మసీదులో మొదటి శుక్రవారం సందర్భంగా ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జల్సా-ఇ-యౌముల్ ఖురాన్ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇజ్రాయిల్ దాడుల్లో పాలస్తీనాలో చాలామంది చనిపోయారన్నారు. భారత ప్రభుత్వం మళ్లీ ఎన్ఆర్‌సీ సీడబ్ల్యూసీ చట్టం అమలు చేసేందుకు యత్నిస్తున్నదని ఇందులో భాగంగా ఇతర దేశాల నుంచి ఇక్కడికి వలస వచ్చిన వారిలో ముస్లింలకు తప్ప మిగితా వారికి ఇక్కడి పౌరసత్వం ఇవ్వాలనుకోవడం అన్యాయమన్నారు. దేశంలో 1959 కు ముందు బర్త్ సర్టిఫికెట్ లేదని అంతకు ముందు పుట్టిన వారు ఎక్కడి నుంచి పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం తీసుకువస్తారని ప్రశ్నించారు. తెలుగు ప్రజలారా బీజేపీని ఓడించండి.. సీడబ్ల్యూ, ఎన్ఆర్సీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ, పాషా ఖాద్రీ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కళలతో మానసిక ఒత్తిడి దూరం

వీసీ ప్రొఫెసర్ కవిత దరియాని రావు, రిజిస్ట్రార్ కొడాలి సుందర్ కుమార్



తిలకిస్తున్న వీసీ ప్రొఫెసర్ కవిత దరియాని రావు, రిజిస్ట్రార్ కొడాలి సుందర్ కుమార్

విజయనగర్‌కాలనీ: కళలతో మానసిక ఒత్తిళ్లు దూరమవుతాయని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కవిత దరియాని రావు, రిజిస్ట్రార్ కొడాలి సుందర్ కుమార్ అన్నారు. మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో శిల్పకళ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ‘ఫ్రం ద షట్టర్ స్టెపింగ్ ఔట్’ పేరిట ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను వారు శుక్రవారం ప్రారంభించారు. మట్టి, రాళ్లు, చెక్క, వివిధ లోహాలను ఉపయోగించి విద్యార్థులు తీర్చిదిద్దిన కళాఖండాలు శిల్పకారుల సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. ఫైనార్ట్స్ విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సినిమా, టీవీ, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా రంగాల్లో అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రకృతి, పర్యావరణం, బాల్యస్మృతులు సామాజిక అవగాహన తదితర అంశాలను ఇతివృత్తంగా తీసుకుని ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫైనార్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.గంగాధర్, ప్రముఖ శిల్పకళాకారులు ఎస్.కాంతారెడ్డి, టి.వంశీకృష్ణ, జె.వెంకటేశ్వర్లు, గుర్రం మల్లేశం, యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు హక్కులపై అవగాహన ఉండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

గోల్కొండ: మహిళలు తమ హక్కులపై అవగాహన ఉన్నప్పుడే సమాజంలో నిలదొక్కుకుంటారని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యూకేషన్ చైర్మన్ ఎస్.కె.మహమూద్ అన్నారు. మెహిదీపట్నంలోని సెంట్‌ఆన్స్ మహిళా కళాశాలలో మహిళా సాధికారతపై శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ఒక మహిళ చదువుకుంటే మరేందరికో దారి చూపుతుందన్నారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని పేర్కొన్నారు. మహిళా శక్తిని గుర్తించిన ప్రభుత్వం వారిని సాయుధ బలగాల్లో సైతం నియమిస్తుందని తెలిపారు. అయినా సమాజంలో ఇంకా మహిళలపై వివక్ష సాగుతుండడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రెవరెండ్ సిస్టర్ ఆంథోనమ్మ మదర్ జనరల్, డాక్టర్ అనిత, ప్రొఫెసర్ తమ్మా కోటిరెడ్డి, ట్రైబల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఇఫ్ఫా యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ విజయరాణి, సదస్సు కన్వీనర్లు సునీత ఈసంపల్లి, పోతి దేవీనాథ్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నదృశ్యం

గౌలిపురా: వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఆ సంఘం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో గౌలిపురా మేకలమండిలో శుక్రవారం సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప పోరాటం ఫలితంగా కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దు శ్రీశైలం, సలహాదారులు ఆర్.శివ కుమార్, ప్రతినిధులు గంగాధర్, రవి కుమార్, నాగరాజు, నవీన్, రాజు, శ్రీశైలం, శేఖర్, రవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ అమానుల్లాఖాన్ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న ఎంబీటీ నాయకులు

చార్మినార్: మాజీ ఎమ్మెల్యే, ఎంబీటీ వ్యవస్థాపకుడు మహ్మద్ అమానుల్లాఖాన్ సేవలు మరువలేనివని ఎంబీటీ అధ్యక్షుడు ఫర్హతుల్లాఖాన్ అన్నారు. అమానుల్లా ఖాన్ 22వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ తదితరుల బృందంతో కలిసి ఆయన అమానుల్లాఖాన్ సమాధికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీ నుంచి వేరు పడి సొంతంగా మజ్లిస్ బచావ్ తహ్రీఖ్ పార్టీని ఏర్పాటు చేసి చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యేగా ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఎంబీటీ నాయకులు ముస్తఫా మహమూద్, బుంగ శివకుమార్, మాజీద్‌ఖాన్, సికిందర్‌ఖాన్, అల్తాఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ గోదాంలో అగ్ని ప్రమాదం



మెహదీపట్నం: హుమాయూన్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. టోలిచౌకిలోని యూసుఫ్ టెక్రి పెట్రోల్ బ్యాంకు వెనకాల ఉన్నా రోటెక్స్ బైక్ ఇంజిన్ ఆయిల్ గోదాం ఉంది. ప్రమాదవశాత్తు గోదాంలో మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం జరిగింది కానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. రాత్రి సమయంలో ప్రమాదం చోటు చేసుకోవడంతో చుట్టు పక్కల వున్న ఇళ్లల్లో నివసిస్తున్న నివాసితులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ గోదాం ఎస్ఎం కుతుబుద్దీన్‌గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపడుతున్నారు.

సహకారం అవసరం



ఇన్‌స్పెక్టర్ రామస్వామిని సన్మానిస్తున్న మైత్రి, బస్తీ సంఘాల ప్రతినిధులు

జియాగూడ: మైత్రి, బస్తీ సంఘాల సహకారం ఎంతో అవసరమని కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ బి.రామస్వామి అన్నారు. కుల్సుంపురా సీనియర్ మైత్రి సంఘాల సభ్యులు దర్పల్లి నర్సిములు, కేశవస్వామినగర్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి బి.వెంకటేశ్ యాదవ్, జియాగూడ డోర్‌బస్తీ సమాజ్ మాజీ అధ్యక్షుడు తులసీదాస్ శుక్రవారం ఆయనను కలిసి సత్కరించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని, క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసకుంటామని ఆయన హెచ్చరించారు.

బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ రాజీనామా



అబిడ్స్: గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ శుక్రవారం రాజీనామా ప్రకటించారు. ఆయన ఎనిమిదేళ్లుగా నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి బీజేపీకి గట్టి పోటీ ఇచ్చారు. మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు తన రాజీనామా పత్రాన్ని పంపించారు. కాగా శనివారం సీఎం రేవంత్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు.

ఆధ్యాత్మికతతో ఏకాగ్రత



ఆధ్యాత్మిక పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

గోల్కొండ: ఆధ్యాత్మికతతో ఏకాగ్రత సాధించవచ్చని గోల్కొండ రహమతుల్ ఆలమీన్ అరబీ పాఠశాల వ్యవస్థాపకుడు, ఆల్ ఇండియా ఖీరత్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ఖారీ సయ్యద్ మతీన్ ఆలీషా ఖాద్రీ అన్నారు. గోల్కొండ రిసాల బజార్‌లోని మదర్సాలో విద్యార్థుల పఠన తీరును శుక్రవారం పరిశీలించి వారిని అభినందించారు.

ఎంఐఎం ప్రజల పార్టీ

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

గోల్కొండ: ఎంఐఎం ప్రజల పార్టీ అని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. టోలిచౌకి మెరాజ్ కాలనీలోని తన కార్యాలయానికి వచ్చిన పలువురిని శుక్రవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పలు పథకాలకు దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మోక్షం లభించలేదన్నారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు నిర్దేశిత సమయం ఉంటుందని, గడువు దాటిన తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని అన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి తదితర వాటికి దరఖాస్తుదారులకు త్వరలోనే ఆర్థిక సాయం మంజూరు అవుతుందని పేర్కొన్నారు. తాను మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్నానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

సుల్తాన్‌బజార్: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) టీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా డిమాండ్ చేశారు. శుక్రవారం కోఠిలోని ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీతాలు చెల్లించాలని లేకుంటే ఈ నెల 22న నిరవధిక సమ్మెకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో రాజేశ్ కన్నా, పద్మ, జయమ్మ, సునిత, స్వాతి, సుమన్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తాం



ఆశీష్‌కుమార్

అబిడ్స్: బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. అబిడ్స్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న నందకిశోర్ వ్యాస్ బిలాల్ రాజీనామా చేసినా తమ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గం నలుమూలలా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

మోదీ సభకు నాయకులు

గౌలిపురా: మల్కాజిగిరిలో శుక్రవారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రోడ్ షోకు గౌలిపురా డివిజన్ నుంచి నాయకులు బస్సులో బయలుదేరగా, కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి ఉప్పుగూడ మంగళముఖి హనుమాన్ ఆలయం వద్ద ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్, మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, నాయకులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, జి.రఘుకాంత్, జె.చంద్రశేఖర్, మోకాల వెంకటేశ్, గౌలీకర్ ధీరజ్ లాల్, ప్రేమ్‌రాజ్, యాదయ్య పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి

రంజాన్ పవిత్ర మాసం



పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

గోల్కొండ: రంజాన్ పవిత్ర మాసం అని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. టోలిచౌకి హకీంపేట్‌లో ముస్లింలను ఉద్దేశించి శుక్రవారం మాట్లాడారు. ఉపవాసం ఉన్న వారు క్రమం తప్పకుండా నమాజ్ చేయాలని రాత్రి పూట జరిగే తరావీ ప్రార్థనల్లోనూ సైతం పాల్గొనాలని సూచించారు. అలాగే ఆర్థికంగా ఉన్నవారు జకాత్ రూపంగా నిరుపేదలకు అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం మక్కా మసీద్ వద్ద మజ్లిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యౌముల్ ఖురాన్ కార్యక్రమానికి వెళ్లారు. ఆయన వెంట కార్పొరేటర్ నసీరుద్దీన్, మజ్లిస్ నాయకులు హారూన్ ఫరాన్, వజీఉజ్‌జమా తదితరులు ఉన్నారు.

విద్యార్థులు మానసికంగా ధృడంగా ఉండాలి



గోల్కొండ: పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు మానసికంగా ధృడంగా ఉండాలని తెలంగాణ సైకాలజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.ఖరీం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 18వ తేదీ నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సందేహాలు, వారి మానసిక సమస్యలను నివృత్తి చేసేందుకు ఈ నెల 18వ తేదీ నుంచి సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ‘ఫోన్ ఇన్’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైతం 9440488571, 040-35711791 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

‘ఉద్యమ ద్రోహులకు పదవులు’

నాంపల్లి: తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారెందరో పదవులు అనుభవిస్తున్నారని మలి దశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల కుటుంబాలను గౌరవించాలని కోరుతూ గన్‌పార్కు ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి ప్రసంగించారు. ప్రస్తుత రోజుల్లో పదవుల కోసం నేతలు పార్టీలు మారుతున్నారని, తాను మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇప్పటికీ తన కుటుంబానికి సముచితమైన గౌరవం లభించలేదని వాపోయారు. తనకు భువనగిరి ఎంపీ టికెట్‌ను కేటాయించాలని ఆమె ఈ సందర్భంగా కేసీఆర్‌ను కోరారు.

డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న జేఏసీ చైర్మన్ డాక్టర్ సురేందర్ రెడ్డి

చార్మినార్: రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల బలోపేతానికి కళాశాల విద్యా శాఖ జేఏసీ నిరంతరం కృషి చేస్తున్నదని తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ జేఏసీ చైర్మన్ డాక్టర్ సురేందర్ రెడ్డి అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలు అసోసియేషన్లకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

‘విజయ డెయిరీ అధికారులపై చర్యలు తీసుకోవాలి’



రాజేష్ యాదవ్

అబిడ్స్: నగరంలోని సోమాజిగూడ ప్రాంతంలో గల నాగులమ్మ ఆలయాన్ని కూల్చేందుకు యత్నించిన విజయ డెయిరీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ బీజేవైఎం సీనియర్ నాయకుడు, నగర శ్రీకృష్ణ భారతీయ యాదవ సేవా సమితి అధ్యక్షుడు బి.రాజేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.అబిడ్స్ కట్టెలమండిలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. 60 ఏళ్లుగా ఉన్న ఆలయాన్ని తొలగించాలని కుట్రలు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ విషయమై డీజీపీ, నగర పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. మరోసారి ఆలయాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తే వారిపై భక్తులే తిరగబడి అడ్డుకుంటారని ఆయన హెచ్చరించారు.

హెచ్ఆర్‌సీ చైర్మన్‌ను వెంటనే నియమించాలి



హరినాథ్ గౌడ్

చార్మినార్: తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ గడ్డమీది హరినాథ్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఇప్పటివరకు చైర్మన్‌ను నియమించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని 33 జిల్లాలలకు మానవ హక్కుల కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఎంతో దూరం నుంచి నాంపల్లిలోని హెచ్ఆర్‌సీ కార్యాలయానికి వస్తున్న సామాన్యులకు చైర్మన్ లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు.

నిరుపేదలకు నిత్యాన్నదానం



అన్నదానం చేస్తున్న మహ్మద్ బషీర్ తదితరులు

గోల్కొండ: నిరుపేదలు, ప్రభుత్వ ఆసుపత్రులకు రోగుల వెంట వచ్చే సహాయకుల కోసం 733 రోజులుగా నిత్యాన్నదానం చేస్తున్నామని గోల్కొండ సెకండ్ లాన్సర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ బషీర్ అన్నారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద రోగుల సహాయకులకు శుక్రవారం ఆయన అన్నదానం చేశారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684